తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

29 ఏప్రిల్ 2024

సంపుటి : 01

సంచిక : 331

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# అభివృద్ధి పై ఓట్లడిగే దమ్ము ఉందా



- ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్
- విభజన హామీలను అమలుచేసింది లేదు..
- దేవుని పేరుతో కాకుండా అభివృద్ధిపై ఓట్లడిగే దమ్ము బీజేపీకి ఉందా..?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణలో మోడీకి ఓట్లడిగే హక్కు లేదు

**తరంగాలు-ఎల్బీనగర్**

రాష్ట్రానికి వచ్చి ఓట్లు అడిగే అర్హత ప్రధాని మోడీకి లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హైదరాబాద్ వనస్థలిపురం రైతు బజార్ వద్ద, అల్వాల్ సర్కిల్ కైకుర్ వద్ద కార్నర్ మీటింగ్‌ల్లో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మోడీ ఏ మొఖం పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణకు రావాల్సిన బయ్యారం ఉక్కు స్టీల్, రైల్వే కోచ్, ఐటీఐ ఆర్ కంపెనీ, పాలమూరు ఎత్తిపోతల పథకం ఎందుకు -మిగతా 2 లో



# రేవంత్ రెడ్డివి అన్నీ చిల్లర మాటలు..

- బడే భాయ్, చోటే భాయ్ మాటలు నమ్మి మోసపోవద్దు
- ప్రజల గోస, ప్రజల భాష తెలిసిన వాళ్లను గెలిపించండి
- తెలంగాణ పుట్టుకనే అవమానించినోడు నరేంద్రమోడీ
- రేపు హైదరాబాద్‌ను కేంద్ర పాలితం చేయాలని ప్లాన్
- మే10న సిరిసిల్లలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తరంగాలు-వేములవాడ**

"బడే భాయ్, చోటే భాయ్ మాటలు నమ్మి మోసపోకండి.. తెలంగాణ ప్రజల గోస, భాష, బాధ్యత తెలిసిన నాయకులనే ఎంపీగా గెలిపిం చుకోవాలి. రేవంత్ రెడ్డివి అన్నీ చిల్లర మాటలు.. ఉద్దెర పనులు.." అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి క్టెటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతంగా మారకుండా ఉంచే శక్తి, మన అవస రాలు తీరకుండా గోదావరి జలాలను కావేరి, పెన్నా నదిలోకి వెళ్లకుండా అడ్డుకునే శక్తి.. ఒక్క బీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. 2026 పార్లమెంట్ -మిగతా 2 లో



# నామినేషన్ల ఉపసంహరణకు నేడే చివరి రోజు

- ఇండిపెండెంట్లను బరిలోంచి తప్పించేందుకు ప్రధాన పార్టీల యత్నాలు
- సోమవారం రాత్రి వరకు వెల్లడి కానున్న తుది జాబితా

**తరంగాలు- హైదరాబాద్**

రాష్ట్రంలో లోక్‌సభ నామినేషన్ల ఉపసంహరణకు నేటితో గడువు ముగియనుంది. పరిశీలన అనంతరం 625 మంది అభ్యర్థులకు చెందిన 1,060 నామినేషన్ సెట్లను అనుమతించారు. మొత్తం 17 నియోజక వర్గాలకు గాను 7 స్థానాల్లో 40 మందికి పైగా పోటీలో ఉన్నారు. మెదక్‌లో అత్యధికంగా 53 మంది, ఆ తర్వాత భువనగిరి -మిగతా 2 లో



# రాజ్యాంగాన్ని మార్చబోమంటూ వేడుకోలు

- రిజర్వేషన్లను రద్దు చేయబోమని పదేపదే వివరణ
- ఒబిసి ఓటు బ్యాంకుకు
- గండి పడుతుందని ఆందోళన

**తరంగాలు-న్యూఢిల్లీ :**

మోడీ సర్కారు అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందని, రిజర్వేషన్లు ఉండబోవని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలతో బిజెపి ఆత్మరక్షణలో పడింది. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని బిజెపి మార్చబోదని, రిజర్వేషన్లను రద్దు చేయబోదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవలే చెప్పారు. పార్టీపై ముప్పేట దాడి పెరగడంతో ఆయనతోపాటు పలువురు బిజెపి నేతలు డిఫెన్స్‌లో పడి పదేపదే వివరణలు ఇచ్చుకుంటున్నారు. ఈ నెల 25న 'ది హిందూ' పత్రిక ప్రతినిధితో రాజ్‌నాథ్ మాట్లాడుతూ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావించారు. 'రిజర్వేషన్లకు స్వస్తి చెప్పే ప్రసక్తే లేదు. రిజర్వేషన్లు అవసరమని నేను గట్టిగా నమ్ముతున్నాను. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చాల్సిన అవసరమున్నదని కూడా మేము ఎప్పుడూ భావించలేదు' అని తెలిపారు. ఈ నెల 23న మహారాష్ట్రలోని అకోలాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కూడా రిజర్వేషన్లపై పెదవి విప్పాల్సి వచ్చింది. 'బిజెపి అధికారంలో ఉంటే ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లు రద్దు కావు' అని చెప్పుకొచ్చారు. -మిగతా 2 లో

# బీజేపీకి 200 సీట్లు కూడా వచ్చేట్టు లేవు

- గోదావరిని తరలిస్తున్న మోడీ
- కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయింద్రు..
- హంగ్ వస్తే మనమే కీలకం
- బీఆర్ఎస్‌ను గెలిపించాలి.. : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్



**తరంగాలు-వరంగల్**

"ప్రధాని నరేంద్ర మోడీ గోదావరి జలాలను కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు ఇస్తాన్నంటుండు.. మన చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి నోరు మూసుకొని ఉన్నడు.. బీజేపీకి దేశవ్యాప్తంగా ఈ ఎన్నికల్లో 200 సీట్లు కూడా వచ్చేట్టు లేవు.. దేశంలో హంగ్ వస్తే మనమిక్కడ గెలిచే 14 సీట్లతో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఆదివారం హన్మకొండ చౌరస్తాలో జరిగిన బస్సుయాత్రలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ఆకాంక్షలు నెరవేరాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. యువత ఆవేశంతో కాకుండా.. ఆలోచనతో -మిగతా 2 లో




# బిలియనీర్లకే ప్రయోజనం

బీజేపీ, బీజేడీ కలిసే ఖనిజ సంపద లూటీ : రాహుల్‌గాంధీ

**భువనేశ్వర్ :**

ఒడిశాలో విడివిడిగా పోటీ చేస్తున్నప్పటికీ బీజేపీ, బీజేడీ కలిసే ఉన్నాయని రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్రపాడ లోక్‌సభ నియోజకవర్గంలోని సాలిపూర్‌లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడారు. మోడీ, నవీన్ పట్నాయక్ చేతులు కలిపి కొంతమంది బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చారని విమర్శించారు. రాష్ట్రాన్ని అదానీకి అప్పగించారని అన్నారు. రాష్ట్రంలో బీజేడీ, -మిగతా 2 లో




# ఈసీ నుంచి నోటీసు అందినా అవే వక్రభాష్యాలు

- మాజీ ప్రధాని మన్మోహన్ వ్యాఖ్యలను వల్లెవేస్తూ తప్పుడు అర్థాలు
- బీజేపీ అగ్రనాయకుల వ్యవహారశైలిపై వస్తున్న వ్యతిరేకత
- మోడీ 'మతపరమైన' ప్రచార మార్గంలోనే స్టార్ క్యాంపెయినర్లు
- నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, యోగి ప్రసంగాల్లో స్పష్టం

2 లో

# బీజేపీకి 200 సీట్లు కూడా వచ్చేట్టు లేవు

(మొదటి తరువాయి)

ఓటు వేయాలని కోరారు. బీజేపీ అత్యంత ప్రమాదకరమైన పార్టీ అని, ఆ పార్టీకి ఉద్రేకం తప్పా వారి ఎజెండాలో ప్రజల కష్ట, సుఖాలు లేవని తెలిపారు. బేటీ బచావో, బేటీ పడావోతో ఎవరికన్న డబ్బులు పడ్డాయా అని ప్రశ్నించారు. కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరైతే దాన్ని మోడీ గుజరాత్‌కు తరలించారని తెలిపారు. గిరిజన విశ్వవిద్యాలయం కోసం పదేండ్లు కొట్లాడితే ఎన్నికలకు ముందు ఇచ్చిందని, పదేండ్లు పడతదా అని ఎద్దేవా చేశారు. ఇంతకుముందే కృష్ణానదిని కేంద్రం కేఆర్ఎంబీకి అప్పచెప్పిందన్నారు. బీజేపీని వ్యతిరేకించినందుకు తన బిడ్డను జైల్లో పెట్టారని, జైళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. గీ జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు.

**చేతకాని సీఎం..**

కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని కేసీఆర్ అన్నారు. రైతు బంధు డబ్బులు రాలేదని, పైగా కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్నయని తెలిపారు. సాగు, తాగునీరు రాక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అయినా ప్రభుత్వం ఏమీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సీఎం చిత్ర విచిత్రంగా మాట్లాడుతున్నాడని అన్నారు. వరంగల్‌కు కాళేశ్వరం నీళ్లు రాలేదంటున్నారని, రామప్ప, పాకాలకు నీళ్లు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రికి తెలంగాణ చరిత్ర, భూగోళం తెల్వదన్నారు. మన పాలనలో ఇలాంటి పరిస్థితి ఉండేనా.. ఇవన్నీ పోవాలంటే ఎవరు పోరాటం చేయాలే.. తానే చేయాలా.. అని, పోయిన ఎన్నికల్లో తనను కిందపడేసి మళ్లీ తానే కొట్లాడాలని చెబుతున్నరా.. అని ప్రజలనుద్దేశించి అన్నారు. హైదరాబాద్‌లో బిల్డర్లకు పర్మిషన్లు ఇవ్వడం లేదని, పర్మిషన్ ఇవ్వాలంటే కాంగ్రెస్ పార్టీకి లంచం ఇవ్వాలంటున్నారని ఆరోపించారు. తమ పాలనలో భూముల ధరలు పెరిగాయని, కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు తగ్గాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. మహిళలకు రూ.2,500, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదన్నారు. తెలంగాణ ఉద్యమం ఇంకా ముగియలేదని, తెలంగాణ పునరుజ్జీవం పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఓరుగల్లు పోరుగల్లు అయితేనే తెలంగాణ వచ్చిందన్నారు. కాళోజీ, జయశంకర్‌ను తలుచుకుంటేనే ఉద్రేకమొస్తదని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌లో 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, హెల్త్ యూనివర్సిటీతో పాటు ఉమ్మడి వరంగల్‌లో 5 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో కాకతీయ మెగాటెక్స్‌టైల్స్ పార్క్‌ను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. మైనార్టీ సంక్షేమానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. మైనార్టీ గురుకులాలు పెట్టి మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించామని చెప్పారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. 'కడియం' శాశ్వత రాజకీయ సమాధి కడియం శ్రీహరి చేసిన మోసానికి శాశ్వతంగా రాజకీయ సమాధి అవుతాడని కేసీఆర్ అన్నారు. ఇక్కడ ఆయనకు పార్టీ టికెట్ ఇవ్వడమే కాకుండా ఉపముఖ్యమంత్రిని చేశామని, అయినా ద్రోహం చేశారని తెలిపారు. సుప్రీంకోర్టుకు పోయేయైన ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయిస్తామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో మూడు నెలల్లో ఉప ఎన్నిక రాబోతున్నదని, ఈ ఉప ఎన్నికలో డాక్టర్ టి. రాజయ్య ఎమ్మెల్యే కాబోతున్నారని తెలిపారు. ద్రోహులకు ఇదే గుణపాఠమన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చబోమంటూ వేడుకోలు

(మొదటి తరువాయి)

రిజర్వేషన్లను రద్దు చేయడం కోసం రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ఆలోచిస్తోందని ఇటీవల వార్తలు వచ్చాయి. దీనిపై పెద్ద ఎత్తున రాజకీయ దుమారం రేగడంతో బిజెపి నాయకులు వరుసగా వివరణలు ఇచ్చుకోవాల్సి వస్తోంది. బిజెపి ఈ ఆలోచన చేయడానికి కొన్ని బలమైన కారణాలే కన్పిస్తున్నాయి. కేవలం అగ్రవర్ణాల ఓట్లతోనే బిజెపి ప్రభుత్వం ఏర్పడలేదు. 2009 నుండి బిజెపి తన బలాన్ని పెంచుకోవడానికి ఒబిసి ఓట్లే కారణం. బిజెపి ఓట్లలో గణనీయమైన భాగాన్ని సొంతం చేసుకోవడంలో బిజెపి ఏ విధంగా విజయం సాధిస్తోందో సిఎస్‌డిఎస్ గణాంకాలు చెబుతున్నాయి.

**ఓట్లు రాలవేమోనని**

2009 ఎన్నికల్లో ఒబిసి ఓట్లలో బిజెపి 17% వాటాను పొందింది. 2019 నాటికి అది 47%కి పెరిగింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తే ఒబిసి ఓటు బ్యాంకుకు గండి పడుతుంది. అందుకే రిజర్వేషన్లను రద్దు చేసే ఆలోచన ఏదీ లేదని బిజెపి నేతలు ముక్తాయింపు ఇస్తున్నారు.

**వివాదానికి ఆద్యుడు ఆయనే**

రాజ్యాంగాన్ని మార్చాలంటే 400కు పైగా స్థానాలు పొందాల్సి ఉంటుందని బిజెపి నేతలు నిన్న మొన్నటి వరకూ చెబుతూనే ఉన్నారు. ఇప్పుడు వారి నుంచి ఆ మాటే రావడం లేదు. అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తుందని విమర్శలు రావడం, దీనిపై ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి మద్దతుదారుల్లో నిరసన వ్యక్తం కావడమే దీనికి కారణం. అసలు ఈ వివాదానికంతటికీ కారణం ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మెన్ వివేక్ దేవ్‌రారు. గత సంవత్సరం ఆగస్టు 14న ఆయన ఓ వార్తాపత్రికలో వ్యాసం రాస్తూ నూతన రాజ్యాంగం ప్రస్తావన తీసుకొచ్చారు. దీనిపై వివాదం చెలరేగడంతో ప్రధాని ఆర్థిక సలహా మండలి వివరణ ఇచ్చుకుంది. రాజ్యాంగాన్ని మార్చాలన్నది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పింది. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

**దేవ్‌రారు బాటలో హెగ్డే**

సాక్షాత్తూ మోడీ నియమించిన వ్యక్తే రాజ్యాంగాన్ని మార్చాలని సూచించడం వివాదాస్పదమైంది. అది కొనసాగుతుండగానే ఈ ఏడాది మార్చి 11న కర్ణాటకకు చెందిన బిజెపి ఎంపీ అనంతకుమార్ హెగ్డే ఓ ప్రకటన చేస్తూ రాజ్యాంగాన్ని మార్చడానికే 400 సీట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. హెగ్డే సంఘ్‌కు సన్నిహితుడు. అధికారి అయిన దేవ్‌రారుతో పాటు సంఘ్ వ్యక్తి హెగ్డే కూడా రాజ్యాంగాన్ని మార్చాలని అభిప్రాయపడిన నేపథ్యంలో అందుకు బిజెపి ఆమోదముద్ర ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు హెగ్డేకు బిజెపి టిక్కెట్ ఇవ్వలేదు.

# ఈసీ నుంచి నోటీసు అందినా అవే వక్రభాష్యాలు

- మాజీ ప్రధాని మన్మోహన్ వ్యాఖ్యలను వల్లెవేస్తూ తప్పుడు అర్థాలు
- బీజేపీ అగ్రనాయకుల వ్యవహారశైలిపై వస్తున్న వ్యతిరేకత
- మోడీ 'మతపరమైన' ప్రచార మార్గంలోనే స్టార్ క్యాంపెయినర్లు
- నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, యోగి ప్రసంగాల్లో స్పష్టం

న్యూఢిల్లీ: భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) నోటీసు అందినప్పటికీ.. బీజేపీ స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్న ఆ పార్టీ అగ్రనాయకుల తీరులో మాత్రం మార్పు రావటం లేదు. ముస్లింలకు కాంగ్రెస్ సంపదను తిరిగి పంచుతుందని ఆరోపిస్తూ ప్రధాని మోడీ బహిరంగంగా మతపరమైన వ్యాఖ్యలను చేసిన విషయం విదితమే. ఆ పార్టీ అధ్యక్షుడు జె.పి నడ్డాతో సహా బీజేపీ ఇతర స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్న కేంద్ర హౌంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లు ప్రధాని వ్యాఖ్యలను ప్రతిధ్వనిస్తున్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఎక్కడా దేశంలో సంపద పునర్విభజన గురించి ప్రస్తావించలేదు. ఉద్యోగాలు, రిజర్వేషన్లు, సచార్ కమిటీ నివేదిక అమలు, ట్రిపుల్ తలాక్‌ను తిరిగి తీసుకురావటంలోనూ ముస్లింల గురించి ప్రత్యేకంగా మాట్లాడలేదు. అయితే, ఈసీఐ నుంచి నోటీసు అందినప్పటికీ.. బీజేపీ స్టార్ క్యాంపెయినర్లు తప్పుదోవ పట్టించే వాదనలను చేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. " ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ల హక్కులను లాక్కొని ముస్లింలకు ఇవ్వాలవని కాంగ్రెస్ కోరుకుంటున్నది" అని మోడీ మతపరమైన వ్యాఖ్యలను ప్రతిధ్వనించేలా జె.పి నడ్డా రెండ్రోజుల క్రితం మాట్లాడారు. "ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కులను లాక్కొని ముస్లింలకు ఇవ్వటమే కాంగ్రెస్, ఇండియా కూటమి రహస్య అజెండా. దేశంలోని వనరులపై తొలి హక్కు ముస్లింలకే ఉందని కాంగ్రెస్ చెప్తున్నది. అయితే వనరులపై మొదటి హక్కు ఈ దేశంలోని పేదలదేనని ప్రధాని మోడీ అన్నారు" అని ఆయన అన్నారు. మోడీలాగే.. నడ్డా కూడా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రసంగాన్ని తప్పుదారి పట్టించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాజస్థాన్‌లోని బనస్వరాలో జరిగిన ర్యాలీలో మోడీ తొలిసారిగా వ్యాఖ్యలు చేసిన మూడు రోజుల తర్వాత ఎన్నికల సంఘం బీజేపీ, కాంగ్రెస్‌ల స్టార్‌క్యాంపెయినర్ల మోడల్ ప్రవర్తనా నియమావళి(ఎంసీసీ) ఉల్లంఘనలకు వ్యతిరేకంగా పార్టీ అధ్యక్షులు నడ్డా, మల్లికార్జున్ ఖర్గేలను ఉద్దేశించి లేఖలను పంపింది. ఆ లేఖలు ఉల్లంఘించిన వారి పేర్లను మాత్రం పేర్కొనలేదు. ఈ నెల 21న బన్స్వారాలో.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ర్యాలీకి హాజరైన వారి తల్లులు, సోదరీమణుల సంపదను "చొరబాటుదారులు", "ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి" పంపిణీ చేస్తుందని ఒక వర్గం వారిని టార్గెట్ చేస్తూ మోడీ అన్నారు. ఆ తర్వాత జరిగిన ర్యాలీల్లోనూ ఆయన ఇలాంటి వ్యాఖ్యలే చేయటం గమనార్హం. ఈ ప్రసంగం దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలకు కారణమైంది. గ్లోబల్ ప్రెస్‌లో అపూర్వమైన ద్వేషపూరిత ప్రసంగంగా ఇది అభివర్ణించబడింది. నడ్డా మాత్రమే కాదు.. అమిత్ షా, రాజ్‌నాథ్‌తో సహా బీజేపీ ఇతర స్టార్ క్యాంపెయి నర్లు అప్పటి నుంచి మోడీ మతపరమైన విద్వేష వ్యాఖ్యలను ప్రతిధ్వనిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇటీవల యూపీలోని దాద్రీలో జరిగిన ర్యాలీలో రాజ్‌నాథ్ కూడా మన్మోహన్ ప్రసంగాన్ని ప్రస్తావించారని చెప్పారు. "2006లో, జాతీయ రక్షణ మండలి సమావేశంలో దేశ వనరులపై మొదటి హక్కు మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలదేనని అన్నారు. దేశ వనరులు ప్రతి ఒక్కరికీ చెందుతాయి. ప్రధాని ఈ విషయం చెప్పినప్పుడు వారు (ప్రతిపక్షాలు) హంగామా (రక్కస్) చేస్తున్నారు"అని ఆయన అన్నారు. శుక్రవారం ఛత్తీస్‌గఢ్‌లోని బెమెతరలో జరిగిన ర్యాలీలో.. ముస్లిం వ్యక్తిగత చట్టాలను తీసుకు వస్తామనీ, దేశాన్ని "షరియా చట్టం" ప్రకారం నడుపుతామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్నదని అమిత్ షా ఆరోపించారు. "కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను జాగ్రత్తగా చదవండి. మళ్లీ వ్యక్తిగత చట్టాలు తీసుకువస్తామని ఆ పార్టీ చెప్పింది. ముస్లిం వ్యక్తిగత చట్టాలను తీసుకొచ్చి ఏం చేయాలనుకుంటున్నారు? షరియా చట్టం ప్రకారం ఈ దేశం నడుస్తుందా? మీరు ట్రిపుల్ తలాక్‌ను వెనక్కి తీసుకురాగలరా? కాంగ్రెస్ పార్టీ ముస్లిం లీగ్ అజెండాను తీసుకుంటున్నది.

# అభివృద్ధిపై ఓట్లడిగే దమ్ము ఉందా..?



(మొదటి తరువాయి)

ఇవ్వలేదన్నారు. ఓబీసీ, ఎస్సీ ఎస్టీ బీసీల రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం రద్దు చేస్తుందని, మోడీ రిజర్వేషన్లపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. బీజేపీ మతం, దేవుని పేరుతో ఓట్లు అడుగుతోందని, దమ్ముంటే అభివృద్ధి పేరుతో ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. బీజేపీ పుట్టకముందే తెలంగాణలో శ్రీరామ నవమి జరుపుకున్నారని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్ర చేస్తూ ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్టు తెలిపారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలు విస్తరింపచేస్తామన్నారు. మూసీ నదిని ఆధునీకరిస్తామని చెప్పారు. గతంలో మల్కాజిగిరి నుంచి తాను ఎంపీగా పోటీ చేసినప్పుడు ఎల్బీనగర్ ప్రజలు 29 వేల మెజార్టీని అందించారని గుర్తు చేశారు. సునీతా మహేందర్ రెడ్డికి 30 వేల మెజార్టీని ఇవ్వాలని కోరారు. గతంలో ఎల్బీనగర్‌లో బీజేపీ కార్పొరేటర్లను గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. మల్కాజిగిరికి ఈటల రాజేందర్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. సభల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పార్టీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కి గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ఉపసంహరణకు నేడే చివరి రోజు

(మొదటి తరువాయి)

51,పెద్దపల్లి 49, వరంగల్ 48, సికింద్రాబాద్, చేవెళ్లలో 46, ఖమ్మంలో 41 మంది బరిలో ఉన్నారు. ఈ స్థానాల నుంచి ఎక్కువ మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఆయా స్థానాల్లోని ఇండిపెండెంట్లు పోటీనుంచి తప్పుకునేలా ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఉపసంహరణల అనంతరం సోమవారం రాత్రి వరకు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా వెల్లడి కానుంది.

# రేవంత్ రెడ్డివి అన్నీ చిల్లర మాటలు..

(మొదటి తరువాయి)

నియోజక వర్గాల పునర్విభజనలో తెలంగాణకు అన్యాయం జరగకుండా ప్రశ్నించే శక్తి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చకుండా అడ్డుకునే శక్తి, బీజేపీ అరాచకాలను అడ్డుకునే శక్తి గులాబీ కండువాకు మాత్రమే ఉందని తెలిపారు. దాని కోసం పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు ఉండాలని కోరారు. 2014 ఎన్నికలకు ముందు అడ్డగోలు హామీలు ఇచ్చి, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బడే భారు నరేంద్ర మోడీ రాష్ట్ర విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని తెలిపారు. పైగా తల్లిని చంపి, బిడ్డను వేరు చేశారనే మాటలు మాట్లాడి తెలంగాణ ప్రజలను మోడీ కించపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అన్న హామీ, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎటు పోయాయంటూ ప్రశ్నించారు. ఇక చోటే భారు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి గద్దెనెక్కి నేడు హామీలు అమలు చేయమంటే ఖజానా ఖాళీగా ఉంది అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు. సచివాలయంలో లంకె బిందెలు ఉన్నాయనుకుంటే ఖాళీ కుండలు ఉన్నాయని, జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతా, నరుకుతా, చీరుతా, పేగులు తీస్తా అని హెూదా మరచి మాట్లాడుతున్నాడని విమర్శించారు. గడిచిన ఐదేండ్లుగా ఎంపీగా ఉన్న బండి సంజరు.. ఒక్కరూపాయి తెచ్చి అభివృద్ధి చేసింది లేదని, కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలకు ఒక్క రూపాయి తేలేదని, కేవలం ఓట్ల కోసమేనా దేశం, ధర్మం అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తమకు బీజేపీతోనే పోటీ అని, అభ్యర్థే ఎవరో కార్యకర్తలకే తెలియని కాంగ్రెస్‌తో కాదన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు ముఖ్యంగా వినోద్ కుమార్ వంటి మేధావులు ఉంటే జరిగే లాభాలను ప్రజలకు వివరించాలని, ఎవరు ఎలాంటి విభేదాలు పెట్టుకోకుండా అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 10న సిరిసిల్లలో పార్టీ అధినేత కేసీఆర్ రోడ్ షో ఉంటుందని, ఈ కార్యక్రమానికి వేములవాడ నియోజకవర్గ నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# బిలియనీర్లకే ప్రయోజనం

(మొదటి తరువాయి)

బీజేపీ భారీ కుంభకోణాలకు పాల్పడ్డాయని అన్నారు. రాష్ట్రంలోని ఖనిజ వనరులు ప్రజల ఆస్తులేనని, రూ.9 లక్షల కోట్ల ఖనిజ సంపదను దోచుకున్నారని విమర్శించారు. రూ.20 వేల కోట్ల మేర భూములు లాక్కున్నారని, రూ.15 వేల కోట్ల ప్లాంటేషన్ కుంభకోణం జరిగిందని చెప్పారు. పేదలు, రైతుల కోసం పనిచేసే కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# ఖమ్మం మీద మోడీ ప్రత్యేక దృష్టి

**-బీజేపీని గెలిపిస్తే ఉద్యోగాల సృష్టి**
**-బీజేపీ అభ్యర్థి తాండ్ర**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

తెలంగాణాలో గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఖమ్మం మీద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని, మోడి ద్వారా ఇక్కడి అభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ఈ గడ్డ బిడ్డగా కృషిచేస్తానని ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఖమ్మంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్ షో లో మాట్లాడుతూ-తాను నామినేషన్ పేపర్లు సమర్పించిన రోజు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని ఖమ్మం పంపారని, 29న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ని కొత్తగూడెం పంపుతున్నారని, ప్రజల దీవెనలు ఉంటే స్వయంగా మోడీ వస్తారని ప్రజల హర్షధ్వానాల మధ్య చెప్పారు. యావత్ దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, ఇక్కడ సరైన ఎంపీ లేకపోవడం వల్ల ఈ ప్రాంతంలో ఒక్క ఫ్యాక్టరీగానీ, చెప్పుకోదగ్గ విద్యా సంస్థగానీ, వైద్యశాల గానీ రాలేదని అన్నారు. "ఈ గడ్డ బిడ్డగా ఇక్కడి సమస్యలు తెలుసు.బైటి నుంచి వచ్చిన వాళ్లకు మన ఇబ్బందులు ఏమి తెలుస్తాయి? నాకో అవకాశం ఇస్తే అభివృద్ధి పథంలో ఖమ్మాన్ని చేరుస్తానని అన్నారు. పిండి లేకపోయినా రొట్టెలు చేస్తానని కాంగ్రెస్ ఎచ్చులు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని వినోద్ రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు గాల్లో కలిసిపోయాయని చెప్పారు.త్రీ టౌన్ అధ్యక్షుడు కె లక్ష్మీనారాయణ, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరభద్రం, జంగిలి రమణ, అంకతి పాపారావు, రవీందర్, పమ్మి అనిత, శాసనాల సాయిరాం, బీకం నాయక్ తదితరులు పాల్గొన్నారు. బిజెపితోనే బీసీలకు న్యాయం దేశంలో బిజెపితోనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని, వినోద్ రావు ఉదయం బీసీ సన్నాహక సమ్మేళనంలో చెప్పారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వీరు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మేళనంలో మాట్లాడుతూ- మోడీ నాయకత్వంలో దేశం పురోగమనంలో ఉంటే, వచ్చే ఎన్నికల్లో మంచి మెజారిటీ వస్తే అయన రిజర్వేషన్లు తీసేస్తారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అయన అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి విజయ రామారావు మాట్లాడుతూ- పేదరికం, వివక్ష పోవడానికి కృషిచేస్తున్న మోడీని గెలిపించడం ప్రజల సామాజిక, నైతిక బాధ్యత అన్నారు. ఓబిసి రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, భాను ప్రకాష్, రేఖ సత్యనారాయణ, జ్వాలా నరసింహారావు,రుద్ర మాధవ్, బోయినపల్లి చంద్రశేఖర్, సుధాకర్, అల్లిక అంజయ్య, సరస్వతి తదితరులు ఇందులో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన

**-ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 7:31 నిమిషానికి శంకుస్థాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా లక్ష్మీ గణపతి శాస్త్రి ఆగమ శాస్త్రము ప్రకారం శంకుస్థాపన చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరునగర్ భార్గవ్, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,జాస్తి జయశంకర్, సాదినేని శ్రీనివాస్, కర్నాటి ప్రభాకర్ , డాక్టర్ గౌరు నవీన్ దంపతులు ఇనుగుర్తి మోహన్ రావు , గాయం ఉపేందర్ రెడ్డి , గంట సంతోష రెడ్డి, భారం శ్రీనివాస్ గంగపుత్ర సైదులు కోనల గోపాలకృష్ణ ఇంకా ముఖ్య అతిథులు ఎంతోమంది రావడం జరిగింది ఈ కార్యక్రమం దిగ్విజయం చేయడానికి సర్వ ప్రయత్నం చేసిన కమిటీ సభ్యులందరికీ మరియు అమ్మవారి గుడికి దాతలుగా ముందుకు వచ్చి ప్రకటించిన దాతలు అందరికీ పేరుపేరునా అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు తెలియజేశారు ఆలయ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్,అదే విధంగా కార్యనిర్మాణ అధ్యక్షులు బంటు సైదులు ముదిరాజ్ బిజెపి ఆహ్వానితులందరినీ తీర్థప్రసాదాలు శంకుస్థాపన దగ్గర కొబ్బరికాయ కొట్టించడం చేయడం జరిగింది. అదేవిధంగా కోల రామస్వామి కోశాధికారి, చుట్టుపక్కల కాలనీవాసులు అందరికీ అమ్మవారి తీర్థ ప్రసాదాలు కంకణం మరియు కండువా కప్పి సత్కరించారు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మెరుగు రోశయ్య ముదిరాజ్ కమిటీ సభ్యులందరికీ సహాయ సహకారాలతో దాతల దాతృత్వంతో గుడి నిర్మిస్తామని చెప్పడం జరిగింది ప్రధాన కార్యదర్శి బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ సింగిల్ విండో చైర్మన్ బంటు శ్రీనివాస్ ముదిరాజ్ బంటు లక్ష్మీనారాయణ లింగంపల్లి మట్టయ్య లింగంపల్లి శ్రీనివాసు కొంక వెంకన్న కొంకా శ్రీనివాసు నక్క శేఖరు బంటు సైదులు బంటు శ్రీనివాస్ నక్క బిచ్చం అవదా రవు ఈదయ బంటు దుర్గయ్య దుండిగాల ప్రసాద్ దుండిగాల తిరుమల దుండిగాల సైదులు దుండిగాల గిరి కోల రాంబాబు కోల రవి కోల మహేష్ కోల వెంకన్న మామిడాల ఎల్లమ్మ కమిటీ సభ్యులందరూ ముదిరాజ్ బంధువులందరూ హాజరు కావడం జరిగింది

# లింగమార్పిడి వ్యక్తులకు (ట్రాన్స్ జెండర్స్ కు) ఓటరు అవగాహన సదస్సు






తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ట్రాన్స్ జెండర్లకు ఓటర్ అవగాహన కార్యక్రమం ఐ డి ఓ సి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మధుసూదన్ నాయక్,డి ఆర్ డి ఓ సన్యాసయ్య, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీరామ్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి పాల్గొనడం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఓటర్ గా నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి, పోలింగ్ రోజున తప్పక ఓటు హక్కు వినియోగించుకునే అవసరాన్ని మరియు ఎలక్షన్ కమిషన్ యొక్క విధివిధానాలను ఉల్లంఘించిన ఎడల ఓటర్లను ప్రోలోబపరిచే కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు సి-విగిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే విధానాన్ని సమగ్రంగా వివరించడం జరిగిందన్నారు. అట్లాగే ఓటు హక్కు ద్వారా తమకు నచ్చిన ప్రజా ప్రతినిధులు ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని తెలియజేసినారు. జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ట్రాంజెండర్ మే 13న ఓటు హక్కు వినియోగించుకొనుటకు గాను సదస్సులో అధికారులు వారికి అవగాహన కలిగించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని ట్రాన్స్జెండర్ లు పాల్గొని ఓటరు అవగాహనా సదస్సును విజయవంతం చేశారు.

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు అందజేసిన పోలీస్ కమిషనర్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు (కూలింగ్? గ్లాసెస్?) ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అందజేశారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని హైదరాబాదు కు చెందిన వై ఎస్ ఆర్ హాస్పిటల్ డాక్టర్ యాకుబ్ పాషా షేక్ వితరణ గా అందజేసిన చలువ అద్దాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు. మండుతున్న ఎండలో డ్యూటీ చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా కూలింగ్? గ్లాసెస్? ఉపయోగించుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ట్రాఫిక్ సీఐ మోహన్ బాబు, ఎస్సైలు రవి, సాగర్ పాటు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్లతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి భేటీ




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

సీ పీ ఐ, సీ పీ ఎం బలపర్చిన కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం నగరంలోని సీ పీ ఎం జిల్లా కార్యాలయానికి వెళ్ళారు. ఈ సందర్భంగా అక్కడి నాయకులందరినీ కలిసి కరచలనాలు చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కల్యాణం వెకటేశ్వ రావు తదితరులతో కలిసి సమావేశమయ్యారు. రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. కమ్యూనిస్టుల సహకారం మరువలేనదని అన్నారు. తుమ్మల యుగేధర్, కాంగ్రెస్ నగర కార్యదర్శి మహ్మద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## టేకులసోమారంలో బిజెపి ఇంటింటి ప్రచారం



తరంగాలు-వలిగొండ

వలిగొండ మండలం టేకులసోమారంలో బిజెపి శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని కమలం పువ్వు గుర్తుపైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత పది సంవత్సరాల మోడీ పాలనను పరిగణంలోకి తీసుకొని దేశ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బిజెపిని గెలిపించాలని ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి,మల్లారెడ్డి,నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన అల్లం నాగేశ్వరరావు



తరంగాలు/కేసముద్రం/నూతన వధూవరులను ఆశీర్వదించిన కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు కేసముద్రం మండలంలోని బ్రహ్మంగారి గుడి తండా కు చెందిన బానోత్ సంపత్ కుమారుడు అరుణ్-అనూష రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో బాధవత్ సుమన్,బాణోత్ నరేష్, ఇస్లావత్ రాజు, బలు,రామచందర్, ప్రేమ్, వెంకన్న, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# నా ఖమ్మం జిల్లాలో ప్రజాసేవే లక్ష్యం

-కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి
-కూరగాయల మార్కెట్ లో ప్రచారం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

నా సొంత ఊరు అయిన ఖమ్మం జిల్లాలో ప్రజా సేవ చేయడమే లక్ష్యమని, అందుకే ఎంపీ గా పోటీ చేశానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచారం చేపట్టారు. తొలుత 14వ డివిజన్ లోని గొల్లగూడెం ఈద్గా మైదానంలో వాకర్లతో కలిసి నడిచారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముచ్చటించారు. స్థానికంగా కమతం రామకృష్ణ నివాసానికి వెళ్లి..తేనీరు స్వీకరించారు.వ్యాపారం ఎలా సాగుతోంది అంటూ రాపర్తి నగర్ లోని కూరగాయల మార్కెట్ సందర్శనలో వ్యాపారులను అడిగారు. దుకాణం.. దుకాణానికి తిరిగి హస్తం గుర్తుపై ఓటేసి .. భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రాంగణంలో మాజీ కార్పొరేటర్ తోట రామారావు షాప్ నకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తన స్వగ్రామం కూసుమంచి మండలం చేగొమ్మ అని, ఖమ్మంలో గృహం ఉందని అన్నారు. ఎంపీ గా జిల్లా ప్రజలకు నేరుగా ప్రజా సేవ చేసుకుంటానని తెలిపారు. అంతకుముందు పూలు జల్లుతూ.. కోలాటం నృత్యాల నడుమ ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, రైట్ ఛాయిస్ అధినేత మెండెం కిరణ్, నాయకులు మియా భాయ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, మల్లేపల్లి సర్పంచ్ బండి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్, సాయికిరణ్, తోట ప్రసాద్, షరీఫ్, యోగా గురువు బోస్, వడ్డేబోయిన శ్రీనివాసరావు, తాళ్లూరి రాము తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ బస్సు యాత్ర రోడ్ షోను విజయవంతం చేయాలి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

తల్లాడ నాయకులతో సన్నాహక సమావేశంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు, పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు,సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 30వ తేదీ మంగళవారం తల్లాడ పట్టణంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్‌షో నిర్వహిస్తారని, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి రావాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు, పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. తల్లాడలో మండలాల పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం జిల్లా తరఫునుండి నన్ను గెలిపించి కేసీఆర్ కి బహుమతిగా ఇవ్వాలని కార్యకర్తలను ప్రజలను నాయకులను కోరారు .

# రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందాం

-అప్పుడే కేంద్రంలో సుపరిపాలన సాధ్యం
-రఘురాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపిద్దాం
-సత్తుపల్లి నియోజకవర్గ సమావేశంలో మంత్రి పొంగులేటి





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా**

సత్తుపల్లి: ఈ సారి దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని గె లిపించుకుందాం అని, అందుకోసం అంతా హస్తం గుర్తుపై ఓటేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం సత్తుపల్లి లోని మాధురి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయ%శీ% రఘురాం రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. బీ జే పీ పాలనలో దేశ పరువు, ప్రతిష్టలను విదేశాలకు తాకట్టు పెట్టారని విమర్శించారు. ఎనిమిది వందల మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్ర విభజన హామీలను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. మన మేనిఫెస్టో పై బీ జే పీ దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఏ నాడూ ప్రజలను, ఎమ్మెల్యే లను, కనీసం మంత్రులను కూడా పట్టించుకో లేదని తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పులు కుప్పగా మార్చారనీ.. ఇకపై ఆయన్ను జనం నమ్మ బోరని అన్నారు.

**అర్హులందరికీ పథకాలు..**

ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ జరుగుతుందని, పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, రేషన్ కార్డులు, పింఛన్లు ఇతర హామీలన్నీ ప్రభుత్వం చిత్తశు ద్ధి తో అమలు చేస్తు దని మంత్రి పొంగులేటి అన్నారు.

**రఘురాం రెడ్డిది సేవా కుటుంబం..**

దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కి రామ సహాయం రఘురాం రెడ్డి కుటుంబం సేవ చేస్తోందని అన్నారు. నా సొంతూరు నారాయణపురం సత్తుపల్లి పరిధిలోనే ఉందని, ఈ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పవాళ్ళ దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు మువ్వా విజయ బాబు, మద్దినేని స్వర్ణ కుమారి, సీపీఐ, సీపీఎం శ్రేణులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ గా గుత్తికొండ

-గుత్తికొండను సన్మానించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా వైరా**

గుత్తికొండ వీరబాబును వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సన్మానించారు.జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ గా నియమితులైన గుత్తికొండ వీరబాబును వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర మిఠాయిలు తినిపించి సన్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రంలో ఎస్సీలకు చేస్తున్న సంక్షేమకార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని.ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సాయం రఘురాం రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, వైరా నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కోఆర్డినేటర్. రామిరెడ్డి గోపాల్ రెడ్డి, కట్ల సంతోష్,వెంపటి రంగారావు,కంభంపాటి సత్యనారాయణ, కట్ల సాయి, అంబటిపూడి రామకృష్ణ,అంబటిపూడి నాగరాజు, పాగోలు హరీష్,యామల కిరణ్,గుత్తికొండ వినోద్,అంబర్లపూడి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు/కేసముద్రం/**

పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండలంలోని గీతాంజలి హైస్కూల్లో 1999 2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం గీతాంజలి హై స్కూల్లో కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, గురుజాల శేఖర్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, పాము స్వామి, పుడకంటి సతీష్, బూర స్వప్న, జోష్ణ, తోకల శ్రీలత, సింగారపు కవిత, తమ్ముడు బోయిన రాజు, నాన్నబాల రమేష్, డోలి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అక్రమ నగదు, మద్యం పట్టివేతకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు ట్రైనింగ్






**తరంహాలు //భద్రాద్రి //**

ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నియోజకవర్గ మరియు మండల స్థాయి ఎస్ ఎస్ టి, మరియు పోలీస్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా . మాట్లాడుతూ అన్ని చెక్పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలన చేయాలని ఆమె తెలిపారు.ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా నిరంతరంగా పరిశీలించాలని ఆమె తెలిపారు. ఎం సి సి లో ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి లో మోడల్ కండక్ట్ కోడ్ ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలను నివేదికల అందించాలని ఆమె తెలిపారు.ఎటువంటి సంఘటననైనా సీసీ కెమెరాలు ద్వారా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు మద్యం తదితర వస్తువులు పట్టుబడిన సందర్భంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని ఆమె తెలిపారు. రాజకీయ పార్టీలు మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రిపై వీడియో సర్వే లైన్స్ టీం రికార్డు చేయాలని ఆమె తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉందని, 50 వేలకు పైబడి నగదుకు ఆధారాలు చూపించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్,ఎన్నకల లైజన్ అధికారి సంజీవరావు ,మరియు ఎస్ ఎస్ టి టీములు, ఎఫ్ ఎస్ టి టీములు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

## రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ ఎస్,
# తోడు దొంగలు కుటుంబ పార్టీలు

**-వారితో ఊదు కాలదు పీరి లేవదు వారిని నమ్ముకుంటే నట్టేట మునిగినట్లె**
**-బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్**



**తరంగాలు /సంగెం**
వరంగల్ జిల్లా,పరకాల నియోజకవర్గం, గీసుగొండ మండలం గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ బిజెపి అధ్యక్షులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో మొగిలిచెర్ల,గోపాల్ రెడ్డి నగర్,పోగుల అగయ్య నగర్,లో బిజెపి వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా ఇంటి ఇంటికి డోర్ స్టిక్కర్లు,వేస్తూ పాంప్లమెంట్ పంచుతూ ప్రచారాన్ని ఉద్రుతం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్,బిఆర్ ఎస్ పార్టీలు తోడు దొంగలు కుటుంబ పార్టీలు,అమలు గాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అరచేతుల్లో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ పార్టీ కేంద్రం లో వచ్చేది లేదు రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేది లేదు ప్రధాని కావాలనే కల కలగానే మిగిలి పోతుందని అన్నారు. బి అర్ ఎస్ తెలంగా రాష్ట్రం లో లేదు ఈ రెండు పార్టీలకు ఓటు వెయ్య వద్దని,వోగవేల ఓటు వేస్తే అవి మురికి కాలువలో వేసినట్లేనని అన్నారు. ఈ రెండు పార్టీల కు తెలంగాణ రాష్ట్రంలో ఓటు అడిగే అరహతలు లేవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల తర్వాత కనుమరుగు అవ్వడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో ఓ బి సి మొర్చ జిల్లా కార్యదర్శి అడేపు రమేష్,కిసాన్ మొర్చ జిల్లా ఉపాధ్యక్షులు కామగొని రఘుపతి,డివిజన్ నాయకులు లెంకలపెల్లి స్వామి, రాదారపు మల్లికార్జున్ కునమల్ల రవి,గనిపాక స్వామి, అప్పణి సాగర్,నముత బాజీ రామకృష్ణ,రానే రాజు,నరిశెట్టి చంద్రమౌళి,పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ బాబురావును సన్మానిస్తున్న ప్రముఖ జర్నలిస్ట్ నేతలు

**-డాక్టర్ ఏపీజేఅబ్దుల్ కలాంసేవ రత్న అవార్డు గ్రహీత బాబు రావు కు సన్మానం.**





**తరంగాలు //ఖమ్మం టౌన్ //**
ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జె వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మోటపోతుల బాబురావుకు ఆదివారం ప్రముఖ జర్నలిస్టు నేతలచే ఘన సన్మానం నిర్వహించారు. ఆదివారం ఖమ్మం పట్టణంలోని కావేరి హెూటల్లో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా విస్తృతస్థాయి కమిటీసమావేశం జిల్లా జిల్లాఅధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖజర్నలిస్టు బాబురావుకు ఇటీవల కాలంలో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ భారతరత్న పద్మ విభూషణ మానవతావాది డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా రత్న అవార్డు హైదరాబాదు రవీంద్రభారతిలో మాజీ హైదరాబాద్ కమిషనర్ డాక్టర్ శైలజ చేతుల మీదుగా అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె ఇరావత్ అలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రామనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి వేనుగు వెంకటేశ్వర్లు ఖమ్మం పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మైసా పాపారావు శ్రీనివాసరావు సామినేని మురారి ఎస్కే మోహినిద్దీన్ పలువురు ప్రముఖ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సాల్వాతో సత్కరించి పుష్పగోచం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా తమకు సన్మానం చేసినటువంటి ప్రముఖులకు బాబురావు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర జిల్లా. డివిజన్ మండల జర్నలిస్టులు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన ఈగ గంగారెడ్డి



**తరంగాలు-మోపాల్**
మాజీ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి సమక్షంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. బోర్గం (పి) లో ఆదివారం రోజున పార్లమెంట్ ఎన్నికలు భాగంగా గంగిరెడ్డి తోపాటు కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ లో చేయడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ బోర్గం (పి) నిజామబాద్ రూరల్ లోని పెద్ద గ్రామం అని దీని కార్పొరేషన్ లో కలపకుండా చాలా కష్టపడ్డాను అని కోటి వరకు వెళ్లాలని కానీ అనేక కారణాల వల్ల ఇది కార్పొరేషన్ లో కలిసి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఇది చాలా పెద్ద గ్రామపంచాయతీ దీని ఆదాయం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ గ్రామ పంచాయతీ ఆదాయం ఈ గ్రామ పంచాయతీకి వినియోగిస్తే జిల్లాలోనే అత్యుత్తమ గ్రామంలో ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు పార్లమెంట్ లో కొట్లాడి దీని స్మార్ట్ సిటీగా ఏర్పాట ఏ విధంగా చూస్తానని అలాగే బోధన్ బీదర్ లేని కూడా ఏర్పాటు చేస్తానని కచ్చితంగా నేను గెలిచిన వెంటనే షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించే విధంగా కష్టపడతానని ఆయన తెలిపారు.

## విధి నిర్వహణలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి: కమలాకర్ రావు



**తరంగాలు-ఆర్మూర్**
విధి నిర్వహణలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి అని పీఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు. జడ్పిహెచ్ఎస్ రామ్ మందిర్ పాఠశాల పీఈటీ, పీఆర్టియు స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు మేక మోహన్ దాస్ పదవి విరమణ సభ ఆదివారం పట్టణంలోని మామిడిపల్లి రెడ్డి ఫంక్షన్ హాలుయందు ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా టెన్నిస్ బాల్, క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా, వ్యాయామ ఉపాధ్యాయులుగా మోహన్ దాస్ చేసిన సేవలు సహచరులకు ఆదర్శప్రాయమని అన్నారు.. ఈ సందర్భంగా ఇట్టి సన్మాన కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి బిరెల్లి కమలాకర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా సన్మానించారు.. జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి వెంకటేష్ గౌడ్ అతిథులుగా జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మండల్ అధ్యక్షులు ఇట్టం గోపాల్ ,డివిజన్ ఇంచార్జ్ లక్ష్మణ్ స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చలం అర్బన్ అధ్యక్షుడు రవికుమార్ ,ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సంగం అశోక్, ఆలూరు అధ్యక్షులు అశ్వక్ హైమద్, ప్రధాన కార్యదర్శి సాద సంతోష్ స్టేటస్ స్టేట్ అసోసియేట్ గంగాధర్ ,, మాక్లూర్ ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీనివాస్ ,నందిపేట్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, టీజీ పేట జిల్లా అధ్యక్షులు బద్దం గోపిరెడ్డి,, విద్యాసాగర్ రావు ,బి నాగేష్ గటాడి రాజేష్, పింజ సురేందర్, గంగా మోహన్, సదామస్తుల రమణ, రాజ్ కుమార్ తదితరులు ,సన్మానించడం జరిగింది.

## అల్వాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహా సమావేశం నిర్వహించడం జరిగింది



**తరంగాల-మిడ్జిల్**
ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఎండీ గౌస్,జిల్లా నాయకులు సాయిలు మండల ఇంచార్జీ రవి కిరణ్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోద కృష్ణ యాదవ్, ప్రసిడెంట్ శ్రీనివాస్ నాయక్,ఎండీ,సీతారాం నాయక్,భాస్కర్ నాయక్,శ్రీను నాయక్,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## బైక్ ను ఢీ కొట్టిన లారీ ఒకరు మృతి



**తరంగాలు /నరసింహుల పేట**
మరిపెడ మండలం నేతవత్ తండ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారుడికి లారీ ఢీకొట్టడం తో ఆదివారం అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తి గంగుల సతీష్ (25) అనే వ్యక్తి మృతి మృతుడి నరసింహుల పేట మండలం జయపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు .

## సీనియర్ డాన్స్ మాస్టర్ లకు సన్మానం



**తరంగాలు-వేములవాడ**
ప్రపంచ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ, జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య ప్రధాన కార్యాలయంలో శ్రావణపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన సీనియర్ డాన్స్ మాస్టర్ లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాటికొండ లత బొడ్డు నారాయణ గుమ్మడి రాజేశం హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 20 మంది డాన్స్ మాస్టర్లను ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎలా పోశెట్టి మాట్లాడుతూ సాంస్కతిక కలలు కనుమరుగు కాకుండా చూసే బాధ్యత నృత్య అధ్యాపకులపై ఉందని గుర్తు చేశారు. నృత్యం నటరాజ స్వరూపమని అన్నారు, నృత్యం ఆవ భావాలను పలికించడం నృత్యదర్శకులకే అది సాధ్యం, నృత్యంతో భావాన్ని వ్యక్తపరచడం గొప్పకళా అని తెలిపారు. కార్యక్రమంలో గడ్డం దేవయ్య, బొంగోని ఆంజనేయులు, ప్రముక డ్యాన్సర్ , కొరియోగ్రాఫర్ మారం ప్రవీణ్ పప్పీ, గంగ శ్రీకాంత్ తాళ్లపల్లి నాగరాజు , కత్తెరపాక శ్రీనివాస్, బండి హరీష్, సంటి రాజేందర్, మానువాడ లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

## కమ్మర్ పల్లి లో బోనాల ఊరేగింపు



**తరంగాలు- కమ్మర్ పల్లి**
మండల కేంద్రంలో ఆదివారం స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గత నాలుగు రోజులుగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా గ్రామంలోని గౌడ సంఘం మహిళలు ఇంటికో బోనం తరలివచ్చి పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.డప్పు చప్పులతో గ్రామం నుండి శ్రీగిరి క్షేత్రం సమీపంలో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయం వరకు బోనాల ఊరేగింపు కొనసాగింది. బోనాలతో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్దకు చేరుకున్న మహిళలు అమ్మవారికి బోనం నైవేద్యాన్ని సమర్పించుకున్నారు.బోనాల ఊరేగింపు సందర్భంగా పోతరాజుల విన్యాసాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

## కాంగ్రెస్ గెలుపు తథ్యం.. మెజార్టీయే లక్ష్యం

### - పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తరంగాలు-పెద్దవంగర**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని, భారీ మెజార్టీ లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలం నుండి కాంగ్రెస్ కు పదివేల మెజార్టీ తీసుకురావాలన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, నెహ్రూ నాయక్, ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, వేణు, యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సమ్మయ్య, వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు, మండల పార్టీ ముఖ్యనాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# ఆమనగల్లు మున్సిపాలిటీలో దూసుకుపోతున్న బిజెపి ప్రచారం

**తరంగాలు-ఆమనగల్లు**

ఈరోజు ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మూడోవ వార్డు సాకిబండతాండ,ఎర్రబీక్య తాండా,నుచ్చుగుట్ట తాండా ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ బిజెపి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి. ముఖ్యఅతిథిగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, తెలంగాణ బిజెపి పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రవిరాథోడ్ పాల్గొనడం జరిగింది.. ముఖ్యఅతితులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ దేశంలో 400 సీట్లకు పైగా బిజెపి గెలుస్తుందని ఆ గెలుపులో నాగర్ కర్నూల్ పార్లమెంట్ కూడా ఒకటి అయ్యేలా పనిచేయాలని బిజెపి ఉంటేనే దేశం సురక్షితంగా సుసంపన్నంగా ఉంటుందని బిజెపి పరిపాలించిన కొద్ది కాలంలోనే దేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థానానికి తీసుకెళ్లిందని మళ్లీ బిజెపి వస్తేనే ఇంకా మరెన్నో వినూత్నాత్మక మార్పులు జరుగుతాయని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా భారత్ ని నిలుపుతుందని కొన్ని పార్టీలు బిజెపి ఉంటే దేశంలో తమ మనుగాడ చెల్లెదని బిజెపిపై బురదజల్లే యత్నం



చేస్తున్నాయని మత ఘర్షణలకు పాల్పడుతుందని కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయేది మళ్ళీ బిజెపి నే అని మనకు కొద్ది సమయమే ఉందనీ బీజేపీ, బీజేపీ ఎస్పీ మోర్చ నాయకులు కార్యకర్తలు నరేంద్ర మోడీ గారు బిజెపి చేస్తున్న సేవలు బూత్ స్థాయిలో ప్రతి ఇంటికి తెలిసేలా చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మూడోవ వార్డు బీజేపీ పార్టీ బూత్ అద్యక్షుడు నంగ్రియా, మహేష్,రాము, మహిపాల్, బాలు, గిర్య, గోపాల్, దేవేందర్, రాములు,పత్యానాయక్ తాండా ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దేశం కోసం, ధర్మం కోసం, దేశ అభివృద్ధి కోసం యువత భవిత కోసం బిజెపిని గెలిపిద్దాం

**-బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ**

**తరంగాలు-కల్వకుర్తి**

భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి మద్దతుగా నాగర్ కర్నూలు పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ గారిని గెలిపించాలని, నాగర్ కర్నూలు పార్లమెంట్ యువత (యూత్) మరియు 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్లు దేశం కోసం, ధర్మం కోసం, దేశ అభివృద్ధి కోసం, యువత భవిత కోసం, నీరంతరంగా 10సం, రాలుగా భారత ప్రధానిగా సేవలు అందిస్తూ అలుపెరుగ ఒక్కరోజు సెలవు లేకుండా రోజుకు18 గంటలు దేశ సేవ చేసే శ్రామికుడు మన మోదీ జీ గారిని మల్లి ముచ్చటగా 3వ సారి ప్రధాని చేయడంలో యువత పాత్ర ప్రధానం అని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ తెలిపారు. యువత కంకణ బద్దులై దేశంలో 400ఎంపీ సీట్లు గెలుపే లక్ష్యంగా తెలంగాణలో రెండు అంకెల ఎంపీ స్థానాలను కైవసం చేయడంలో




యువత ముందుండాలని, దేశ భవిష్యత్తు ,భారత దేశాన్ని విశ్వ గురువగా మార్చే సత్తా యువత చేతుల్లోనే ఉంది,అని తెలియజేశారు. (భారతయ జనతా యువ మోర్చ) నాయకులు ప్రతి గడప గడపకు తిరుగుతూ మోదీ గారు ప్రవేశ పెట్టిన,అమలు పరిచిన పథకాలను ప్రతి ఒక్కరికి తెలిసే లాగా ప్రచారం చేయాలనీ పిలుపునిచ్చారు. బీజేవైఎం మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్, బీజేవైఎం కల్వకుర్తి టౌన్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి,బీజేవైఎం వెల్దండా మం అధ్యక్షులు కమాటం రవి, బీజేవైఎం నాయకులు, లక్ష్మి నరసింహ, రాజు,అశ్వంత్, మహేష్, కేషిక్, నవీన్, దేవర్ల మహేష్, గణేష్, శ్రీనువాసు పాల్గొన్నారు.

# బాలానగర్ మండల బిఅర్ఎస్ పార్టీకి షాక్



**తరంగాలు-బాలానగర్**

కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దయిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు వేణు, యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్... పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి కి గ్రామం నుండి భారీ మెజార్టీ ఇస్తామని మాజీ సర్పంచ్ శంకర్ తెలిపారు...

# మల్లారెడ్డిపల్లిలో చలివేంద్రం ప్రారంభం



**తరంగాలు-వీణవంక** కరీంనగర్ కు చెందిన సిరివెన్నెల జన్మదినం సందర్భంగా అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మావొల్ల యాదిలో.. మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు చనిపోగా వారి యాది సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు తాండ్ర శంకర్, మండల అధ్యక్షుడు గడ్డం నారాయణ గౌడ్ మాట్లాడారు. చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను అభినందించారు. అనంతరం గ్రామస్తులకు రాగి జావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని శ్రీనివాస్, కొలకిపాక రామస్వామి, గోనెల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం బైకును ఢీకొట్టడంతో మహిళ మృతి

**తరంగాలు-** బచ్చన్నపేట

బచ్చన్నపేట నుండి చేర్యాల కు వెళ్లే రూట్లో ఆలింపూర్ సోలామల్ మధ్యలో గుర్తు తెలియని వాహనం బైకును ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలు గాయాలయ్యాయి సంఘటన స్థలానికి బచ్చన్నపేట సతీష్ చేరుకుని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల వివరాలు యాదాద్రి భువనగిరి ఆలేరు యసోజిగూడెంకు చెందిన నాలోజు తిరుమల చారి అతని భార్య వీరమని లద్దూర్ లో జరిగే దుర్గమ్మ పండుగకు వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వీరమని అక్కడికి అక్కడే మృతిచెందగా తిరుమల చారి కి తీవ్ర గాయాలు కావడంతో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లి దీవెనలు ప్రతి ఒక్కరికి అవసరం

### - కడియం శ్రీహరి



**తరంగాలు- ధర్మసాగర్**

ఫాతిమా మాత తల్లి దీవెనలు ప్రతి ఒక్కరికి అవసరమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం మండలంలోని తాటికాయల గ్రామంలో ఫాతిమా మాత దేవాలయ ప్రతిష్టోత్సవానికి వరంగల్ మేత్రాణులు బిషప్ ఉడుముల బాల, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పరిశుద్ధ ఫాతిమా మాత దేవాలయ ప్రతిష్టోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రతి మనిషికి కష్టాలు నష్టాలు ఉండనే ఉంటాయని అలాంటి సమయంలో మనస్ఫూర్తిగా ఆధ్యాత్మికతతో మనసును లగ్నం చేసి దేవాలయంలో ప్రార్థనలు చేస్తే మనశ్శాంతి దొరుకుతుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పార్లమెంట్ ఎన్నికల్లో విజయాన్ని చేకూర్చాలని బిషప్ గారితో ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్ దాసయ్య ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇప్పించాలి



**తరంగాలు-గోవిందరావుపేట**

విధి నిర్వహణలో అనారోగ్యంతో మృతి చెందిన పంచాయతీ కార్మికుల కుటుంబాలకు రూ. 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని పారిశుధ్య కార్మికుల ఉద్యోగ సమాఖ్య వ్యవస్థాపక కోఆర్డినేటర్ నెమలి నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాలుగా పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న అలెగ్జాండర్ కుమారుడు క్షయ వ్యాధికి అకస్మాత్తుగా కొన్ని రోజుల క్రితం మృతి చెందగా మృతుని కుటుంబానికి 50 కేజీల సన్న బియ్యం, ఐదు వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయతీ పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీవిత బీమా రుసుములకు ప్రభుత్వమే చెల్లిస్తూ చనిపోయిన కుటుంబాలకు రూ. 25 లక్షల రూపాయలు ఏక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన పారిశుధ్య కార్మికుల ఉద్యోగుల సమాఖ్య (జి పి ఎం ఈ ఎఫ్) మండల ఇన్చార్జి దుస్సా సతీష్ మహాజన్, జిల్లా కార్యదర్శి దొంగరి ఉప్పలయ్య మహిళా విభాగం జిల్లా ఇన్చార్జి నౌడూరు విజయక్క. బ్లాక్ ఇంచార్జ్ యాస సంజీవరెడ్డి కారోబార్ వేమునూరి శివకుమార్ ఏర్ర శ్రీకాంత్, కొగిల ఈశ్వరి,

# కత్రినా కైఫ్ మనసంతా వాటిపైనే ఉందట!




'మల్లీశ్వరి' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించిన కత్రినా కైఫ్ బాలీవుడ్‌లో తిరుగులేని స్టార్‌గా ఎదిగింది. తన అందం, అభినయంతో బాలీవుడ్‌లో అభిమానులను సంపాదించుకున్న ఈ బ్యూటీకి ఇప్పుడు అవకాశాలు కాస్త సన్నగిల్లాయి. 'కెరీర్‌లో ఎత్తుపల్లాలు సహజమే.. మంచి అవకాశాలను అందిపుచ్చుకుని మరోసారి బిజీ అవుతాన'ని నమ్మకంగా చెబుతున్నదీ క్యాట్. 'హిందీలో బూమ్ తర్వాత తెలుగులో మల్లీశ్వరి సినిమాతో కెమెరా ముందు నటించడం ప్రారంభించాను. నా సినీ ప్రయాణంలో ఎంతో నేర్చుకున్నాను. కొన్ని సినిమాల తర్వాత దర్శకనిర్మాతలతో అన్ని విషయాలపైనా చర్చించడం అలవాటు చేసుకున్నాను. నేను అనుకున్నవన్నీ సాధించాను. ఇటీవల హాలీవుడ్ సినిమాలో నటించే అవకాశం వచ్చింది. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ చాన్స్ మిస్ చేసుకోవాల్సి వచ్చింది. భవిష్యత్తులో మళ్లీ ఆఫర్ వస్తుందని ఆశిస్తున్నా. ఇకపోతే, నా అభిమానుల అంచనాలకు తగ్గట్టుగా మంచి పాత్రలు ఎంచుకుంటున్నా. ఎలాంటి కథలు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారో అని ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్నా. ఏదిఏమైనా నా మనసు మాత్రం సినిమాలపైనే ఉంటుంది.' అని చెప్పుకొచ్చింది కత్రినాకైఫ్.




# ఓటీటీలోనూ తగ్గేదే లే అంటోన్న టిల్లు 2

ఇటీవల కాలంలో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన టాలీవుడ్ సూపర్ హిట్ ఫ్రాంఛైజీ ఏదైనా ఉందా అంటే.. ఠక్కున చెప్పే పేరు డీజే టిల్లు. టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ లీడ్ రోల్‌లో సీక్వెల్‌గా నటించిన టిల్లు 2 ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో మార్చి 29న విడుదలైన విషయం తెలిసిందే. నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించిన టిల్లు 2 విడుదలైన మొదటి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద హాట్ టాపిక్‌గా మారింది. కాగా టిల్లన్న ఓటీటీలోకి కూడా వచ్చేశాడు. టిల్లు 2 ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సూపర్ రెస్పాన్స్‌తో స్ట్రీమింగ్ షురూ చేశాడు టిల్లన్న. థియేటర్లలో ఏ రేంజ్‌లో స్పందన వచ్చిందో.. అదే స్థాయిలో ఓటీటీలో కూడా వస్తుంది. నెట్‌ఫ్లిక్స్ టీం సమాచారం ప్రకారం టిల్లు 2 తమ ప్లాట్‌ఫాంలో విడుదలైన కొన్ని గంటల్లోనే మిలియన్ల సంఖ్యలో నిమిషాలు వాచింగ్ టైం నమోదైంది. సిద్దు జొన్నలగడ్డ యాక్టింగ్‌కు మూవీ లవర్స్ మరోసారి ఫిదా అయిపోతున్నారట. మొత్తానికి థియేటర్లలో రూ.120 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టిన టిల్లన్న మరి నెట్‌ఫ్లిక్స్‌లో రానున్న రోజుల్లో ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తాడో చూడాలంటున్నారు సినీ జనాలు. నెట్‌ఫ్లిక్స్‌లో టిల్లు 2 తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో అందుబాటులో ఉంది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో కలిసి నిర్మించారు. ఈ మూవీకి రామ్ మిర్యాల సంగీతం అందించాడు. ఈ మూవీలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటించారు. టిల్లు 3తో వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నట్టు టిల్లు 2లో ఓపెన్ ఎండింగ్ ఇచ్చి.. మూవీ లవర్స్‌లో మరింత జోష్ నింపుతోంది టీం.

# బరువు తగ్గడమే లక్ష్యం



సెలెబ్రిటీలకు అందం ముఖ్యం. అందం ఉన్నంత కాలమే అవకాశాలు క్యూ కడతాయి. వయసుతోపాటు పెండ్లి, పిల్లలు.. అందాన్ని ప్రభావితం చేస్తాయి. అందరిలాగే తనకూ అవి అవరోధాలుగా నిలిచాయని చెబుతున్నది బాలీవుడ్ నటి సోనమ్ కపూర్. స్టార్ డాటర్‌గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పటికీ సినిమాలు, పెండ్లి విషయంలో అనేక ట్రోల్స్‌కు గురైంది సోనమ్. 'తల్లి అయ్యాక నా శరీరంలో వచ్చిన మార్పులు, అధిక బరువు కారణంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నా. నాతో నేను గడిపే సమయం తగ్గిపోయింది. శారీరం గురించి ఆలోచించే తీరికే లేకుండా పోయింది. కానీ, అమ్మతనం కన్నా అందమేముంది చెప్పండి? అయితే బాబు పుట్టిన తర్వాత ఏకంగా 32 కిలోల బరువు పెరిగాను. దాన్ని గుర్తించడానికి నాకు ఏడాదిన్నర పట్టింది. పెరిగిన బరువు తగ్గించుకోవాలని సంకల్పించాను. కష్టతరమైన వ్యాయామాలు చేస్తున్నా. ఆహారపు అలవాట్లు మార్చుకున్నా. త్వరలోనే మునుపటి సోనమ్‌ను చూస్తార'ని చెబుతున్నది ఈ బ్యూటీ.

# అలాంటి సీన్స్‌లో అస్సలు నటించను..



ఇప్పుడు టాలీవుడ్ లో మృణాల్ ఠాకుర్ పేరు మరు మ్రోగుతుంది. ఈ చిన్నది చేసింది మన మూడు సినిమాలే అయినా ఓ రేంజ్ లో పాపులారిటీ సొంతం చేసుకుంది. బాలీవుడ్ లో కబీర్ సింగ్, సూపర్ 30లాంటి సినిమాల్లో నటించిన మృణాల్, తెలుగులో సీతా రామం సినిమాతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. హనురాఘవాపుడి దర్శకత్వంలో తెరకెక్కిన సీతారామం సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. తొలి సినిమాతో తన నటన, అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న మృణాల్. ఆతర్వాత హాయ్ నాన్న సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హాయ్ నాన్న సినిమా కూడా సూపర్ హిట్ గా నిలిచింది. హాయ్ నాన్న సినిమాలో నానితో పోటీ పడుతూ నటించి మెప్పించింది మృణాల్. తాజాగా ఫ్యామిలీ స్టార్ సినిమాలో నటించింది. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. తాజాగా మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. రొమాంటిక్ సీన్స్ లో నటించడం పై ఆసక్తికర కామెంట్స్ చేసింది మృణాల్. మృణాల్ ఠాకూర్ కిస్సింగ్ సీన్స్, బెడ్ రూమ్ సీన్లలో నటించడానికి వెనకడుతుంది. అలాంటి సీన్స్ లో నటించడానికి నేను నో చెప్తా అని అంటుంది. ఇంటెన్స్, కిస్సింగ్ సీన్స్ లో నటించడం నాకు ఇష్టం లేదు. పైగా నా తల్లిదండ్రులు అనుమతించారు అని తెలిపింది మృణాల్. అయితే ముద్దుల సీన్ కారణంగా మృణాల్ ఠాకూర్ చాలా ఆఫర్లను మిస్ చేసుకుంది. ఇప్పటివరకు తాను నటించిన సినిమాల్లో ఏ దర్శకుడు తనను ముద్దు సీన్స్ లో నటించాలసిందే అని చెప్పలేదు అని తెలిపింది. మృణాల్ ఠాకూర్ తొలిసారిగా మరాఠీ చిత్రంలో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో నటించే అవకాశం అవకాశం అందుకుంది. 'సూపర్ 30' సినిమాలో హృతిక్ రోషన్‌తో జతకట్టిన తర్వాత ఆమె పాపులారిటీ పెరిగింది. 'సీతారామం' సినిమాలో సీతా మహాలక్ష్మి అలియాస్ ప్రిన్సెస్ నూర్ జహాన్ పాత్రలో ఆమె నటనకు ప్రశంసలు అందుకుంది.

# సాయి దుర్గ తేజ్ కొత్త సినిమాపై క్రేజీ అప్‌డేట్



విరూపాక్ష సినిమాతో గ్రాండ్ కామ్‌బ్యాక్ ఎంట్రీ ఇచ్చాడు సాయి దుర్గ తేజ్ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తోపాటు వసూళ్లు రాబట్టింది. ఈ మెగా హీరో విరూపాక్ష తర్వాత పవన్‌కల్యాణ్‌తో కలిసి బ్రో సినిమాలో మెరిశాడు. ఈ రెండు సినిమాల తర్వాత సాయిదుర్గతేజ్ చేస్తున్న ప్రాజెక్ట్‌పైనే ఇప్పుడు అందరి ఫోకస్ పడ్డది. సాయిదుర్గతేజ్ నెక్స్ట్ పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. ఈ మూవీని హనుమాన్ నిర్మాత నిరంజన్ రెడ్డి తెరకెక్కిస్తున్నారు. డెబ్యూ డైరెక్టర్ రాకేశ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. 1940 బ్యాక్‌డ్రాప్ కథాంశంతో రాబోతున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. విరూపాక్ష తర్వాత కొత్త సినిమాకు సంబంధించిన అప్‌డేట్ ఇవ్వని సాయి దుర్గ తేజ్ షూటింగ్ అప్‌డేట్ వార్త ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం ఈ ఏడాది జులై సెట్స్‌పైకి వెళ్తనుంది. లాంగ్ బ్రేక్ తర్వాత మళ్లీ మేకప్ వేసుకునేందుకు రెడీ అవుతుండటంతో ఫుల్ ఖుషీ అవుతున్నారు అభిమానులు, ఫాలోవర్లు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**